నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 15, 2023 | www.navatelangana.com

మాకినేని బసవపున్నయ్య జయంతి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యక్తి మాకినేని బసవపున్నయ్య అని సీపీఐ(ఎం)పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో మాకినేని బసవ పున్నయ్య 107వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మాకినేని బసవ పున్నయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించారన్నారు. సీపీఐ(ఎం) జిల్లా సీని యర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య గొప్ప తనాన్ని వివరించారు. మాకినేని సేవలు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోనూ కేరళ, త్రిపుర, బెంగాల్, ఉత్తరాది రాష్ట్రాల్లోనూ వారి సేవలు క్రియాశీలకమైనవని కొనియాడారు. ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కాంగ్రెస్ వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, ప్రశాంత్, భరత్, భాస్కర్ ఆంజనేయులు, నందు సురేష్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం..



నవతెలంగాణ - రాజాపూర్
రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తోట వెంకటయ్య(43) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపిటిసి శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, వార్డ్ మెంబర్ రాములు, శ్రీనివాసులు, బాల్ చెన్నయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-హన్వాడ
18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కిష్టా నాయక్ తెలిపారు. గురువారం బీఎల్ఓ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి నెంబరు, ఫోటో ఆధారంగా కొత్త ఓటు నమోదు చేసుకోవాలన్నారు. చనిపోయిన వారిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

యువతీ వివాహానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-రాజాపూర్
రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన ఎండి ఖారిం కూతురు జరీనా బేగం వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో దీక్ష భారత రెడ్డి, కావలి శ్రీను, యాదయ్య, యాదగిరి, మహేష్, యాదగిరి, నరసింహ, అరుణ్ కుమార్, శివ చారి, రవి, పాల్గొన్నారు.

అందరికీ అన్ని వేళల్లో అండగా ఉంటా

- జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- బాలానగర్
ఓడిపోయినా తాను ప్రజా తీర్పును గౌరవిస్తూనే జడ్చర్ల ప్రజలకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, ఎవరు కూడా అధైర్య పడవద్దని మాజీమంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. పార్టీ కార్యకర్తలు ఎవ్వరు నిరుత్సాహ పడవద్దని బాలానగర్. రాజాపూర్, నవాబుపేట. జడ్చర్ల, మిడ్జిల్, ఊరుకొండ పేట మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు. ఓటమి గెలుపు సర్వసాధారణమని దానికి నిరుత్సాహ పడవద్దని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రతిపక్ష పాత్రలో సమర్ధవంతంగా ప్రభుత్వతీరును ఎండగడుదామని పిలుపునిచ్చారు.

నేడే మిడ్జిల్ సర్వసభ సమావేశం



నవతెలంగాణ- మిడ్జిల్
మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో శుక్రవారం 11 గంటలకు సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు మండల శాఖ అధికారులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి శశిరేఖ బాలు హాజరవుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అన్ని గ్రామాల సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భూ కబ్జా దారులపై చర్య తీసుకోండి

- అధికారులకు మండల కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



నవతెలంగాణ-బాలానగర్
మండల కేంద్రంలో గల అసైన్మెంట్ భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బాలానగర్ ఉప తాసిల్దార్ కాశిరెడ్డి దేవేందర్‌కు, ఎస్సై శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. భూ కబ్జాదారులపైన చర్యలు తీసు కోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజాపూర్ మండల పరిధిలోలోని చొకంపేట గ్రామానికి చెందిన అభిమన్యు రెడ్డి, తండ్రి గిరిధర్ రెడ్డి బాలానగర్ మండల కేంద్రంలో గల 118 సర్వేనెంబర్‌లో స్మశాన వాటికను తొలగించి ప్లాట్లు చేస్తున్నారని, వారి పైన చర్య తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ నాయక్ ఫిర్యాదు చేశారు.

మంత్రివర్గ విస్తరణపై పెరుగుతున్న ఆశలు

- మంత్రివర్గ విస్తరణపై పెరుగుతున్న ఆశలు
- ఉమ్మడి జిల్లా నుంచి మరొకరికి దక్కే చాన్స్?
- బీసీ సామాజిక వర్గం నుంచి శ్రీహరి..
- ఎస్సీ సామాజిక వర్గం నుంచి వంశీకష్ణ ఎదురుచూపు



నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి
రేవంత్‌రెడ్డి తొలి మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం ఇచ్చారు. వారికి శాఖలు అప్పగించారు. కీలక శాఖలు ఇంకా భర్తీ చేయాల్సి ఉంది. రేవంత్ రెడ్డి మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశారని తెలుస్తోంది. కొంతమంది ప్రాధాన్యత కలిగిన వ్యక్తుల కోసమే కొన్ని ప్రధాన శాఖలను పెండింగ్ పెట్టినట్టు సమాచారం. అందులో హోం శాఖతో పాటుగా విద్యా, సాంఘిక సంక్షేమం, మున్సిపల్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ఎమ్మెల్యే కృష్ణారావుకు మాత్రమే మంత్రి పదవి దక్కింది. వనపర్తి గద్వాల మహబూబ్‌నగర్ నారాయణపేట జిల్లాలకు అవకాశం ఇవ్వలేదు. అయితే, రేవంత్ మాత్రం తన టీంలో ఎవరికి అవకాశం ఇవ్వాలో ఇప్పటికే డిసైడ్ అయినట్టు సమాచారం తెలుస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో 12 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. గెలిచిన వారిలో జూపల్లి కృష్ణారావు, వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలు గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్నారు. జనరల్ కేటగిరి కింద ఇప్పటికే జూపల్లికి మంత్రి పదవి రావడంతో మలి దపా విస్తరణలో ఆ సామాజిక వర్గం నుంచి ఉంటుందా లేదా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. బీసీ సామాజికవర్గంగా చూస్తే నారాయణపేట జిల్లా మక్తల్ ఎమ్మెల్యేగా వాకిట శ్రీహరి గెలుపొందారు. ఇతను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై 17,525 ఓట్లు ఆదిక్యతతో గెలుపొందారు. వాకిట శ్రీహరికి అవకాశం వస్తుందనే చర్చ జరుగుతోంది. ఎస్సీ సామాజిక వర్గంగా చూస్తే అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇతను గతంలో ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు రెండోసారి జిల్లాలోని అత్యధికంగా 50 వేల కోట్ల ఆధిక్యంతో ప్రభుత్వ చీప్ విప్ గువ్వల బాల రాజు పై గెలుపొందారు. డాక్టర్‌గా ఈ ప్రాంత ప్రజలలో మంచి పేరుంది. రాజకీయ అనుభవంతో పాటు సమస్యలపై అవగాహన కలిగిన వాడు. మహబూబ్‌నగర్ నుండి గెలుపొందిన యెన్నం శ్రీనివాసరెడ్డి సైతం మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఈయన మాజీ మంత్రి తెలంగాణ ఉద్యమ నేత బీసీ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ పై గెలుపొందారు. ఉమ్మడి జిల్లా నియోజకవర్గ నుండి గెలిచిన శ్రీనివాస్ గౌడ్ ను ఓడించాడన్న కారణంతో సైతం ఇతనికి మంత్రి పదవి ఇచ్చే అవకావం లేకపోలేదని అంటున్నారు. కల్వకుర్తి నుండి ఎమ్మెల్సీగా గెలిచిన కసిరెడ్డి నారాయణరెడ్డి సైతం రాజకీయాలలో సీనియర్. ఇతను రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేశారు. రెండోసారి ఎమ్మెల్సీగా పదవి పూర్తికాకముందే బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా కల్వకుర్తి నుండి గెలిచారు. ఇతనికి మంత్రి పదవి ఇవ్వాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం ఉంటుందని తెలిసి ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు తమకు క్యాబినెట్లో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. దీనికోసం తీవ్రంగా ప్రయత్నాలు జరుపుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. ఒకరికి బిసి కోటాలో, మరొకరికి జనరల్ కోటాలో వచ్చింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో మొదటి విడతలో కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు అవకాశం దక్కింది. ఎస్సీ సామాజిక వర్గం నుండి వంశీకృష్ణ, బీసీ సామాజిక వర్గం నుండి శ్రీహరికి అవకాశం దక్కుతుందని ఆశలు పెట్టుకున్నారు.

రేవంత్ రెడ్డి ఈ జిల్లా వాడు..

మంత్రి వర్గ విస్తరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ జిల్లా వాసు అని పరిగణలోకి తీసుకుంటున్నారు. జిల్లా వాసి అయినప్పటికీ ఆయన వికారాబాద్ జిల్లా కొడంగల్ నుండి గెలుపొందారు. ముఖ్యంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ విషయంలో ఈ జిల్లా మంత్రి పదవుల పంపకాలలో పరిగణలోకి తీసుకోరని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అందుకే మరో మంత్రి పదవిని ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆశావహులైన మక్తల్ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు అవకాశం కల్పించాలని వారు మద్దతు దారులు కోరుతున్నారు.

కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు సాగునీరు ఇవ్వాలి

- ఈఎన్‌సి అధికారులతో చర్చించిన జిల్లా ఎమ్మెల్యేలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
కోయిల్‌సాగర్ లో 32 అడుగుల నీరు ఉన్నందున ఆయకట్టు రైతులకు సాగునీరు అందివ్వాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు ఈఎన్‌సి అధికారులను కోరారు. గురువారం పాలమూరు జిల్లా రైతులు సాగు నీరు గురించి హైదరాబాద్‌లో ప్రభుత్వ నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ కోయిల్ సాగర్ లో 32 అడుగుల పూర్తి స్థాయి నీరు ఉన్నందున ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందించాలన్నారు. అవసరమైతే జూరాల ప్రాజెక్టులో నిలిచిన నీటి నుంచి నీటిని తీసుకురావాలని కోరారు . రైతులకు సకాలంలో సాగు నీరు అందిస్తే పంటలకు ఇబ్బంది కలుగకుండా వుంటుందని వారు అధికారులను కోరారు. మరియు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌కు రైతులకు సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతులకు అండగా వుంటుందని, రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదని, ఈ విషయంలో అధికారులు పూర్తి స్థాయిలో రైతులను ఆదుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇసుక డంపుల సీజ్

- పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు



నవతెలంగాణ- బాలానగర్
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాజాపూర్ మండలంలోని పలు ప్రాంతాల్లో నిలువ ఉన్న ఇసుక డంపులను పోలీసు, రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుక డంపులను రాజాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు అధికారులు తెలిపారు. రాజాపూర్ మండల పరిధిలోని దోండ్లపల్లి, తిరుమలాపూర్, చుక్కంపేట, చెన్నవెళ్లి .కుచ్చరక్కల్, రాజాపూర్, మల్లేపల్లి. ముదిరెడ్డివల్లి. నందిగామ. ఈద్గాన్ పల్లి, రాయపల్లి పలు గ్రామాలలో ఇసుక డంపులు ఉన్నాయని అధికారులకు నిఘా వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఇసుక మాఫియాపై అధికారుల కొరఢా ఝులిపించడం ఎంతైనా అవసరమని, ఇకపై ఇసుక మాఫియా ఆగడాలకు చెక్ పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాలను సంబంధిత అధికారులు బేఖాతరు చేయకుండా ముందుగానే కృత్రిమ ఇసుక తయారు కాకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

ప్రగతిశీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కేటీఆర్ మాటలు అర్థరహితం
- తెలంగాణ ఉద్యమనేత, కాంగ్రెస్ నాయకుడు అహ్మద్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్
ప్రజాసంక్షేమం, ప్రగతిశీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత, ప్రముఖ సామాజికవేత్త హనీఫ్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మకమైన నిర్ణయాలు హర్షనీ యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసేలా అధిష్ఠానం కృతనిశ్చయంతో ఉన్నదని, ఇప్పటికే హామీల అమలుకు శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజానీకం స్వేచ్ఛ, సమాన అభివృద్ధి, ఉద్యోగాల కల్పన కోరుకున్నారని అందులో భాగంగానే నియంతృత్వ బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడారని తెలిపారు. ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు అర్థరహితమని తెలిపారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఏళ్లతరబడి అమలుచేయని బీఆర్ఎస్ పది రోజులు కూడా పూర్తిచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడికి దిగడం ఆ పార్టీ రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని చక్కదిద్దుతుందని హనీఫ్ అహ్మద్ స్పష్టం చేశారు.

టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 20న చలో ఢిల్లీ



నవతెలంగాణ వనపర్తి రూరల్

ఈనెల 20న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిరసన ధర్నా కార్యక్రమం టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని జిల్లా జిల్లా ఇంచార్జ్ ఎర్రమను బాలరాజు మాదిగ గురువారం నాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మోటర్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు రాందాస్ అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశంలో ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కమిటీ రూపంలో కాలయాపన చేయకూడదని మాదిగల చిరకాలపు ఆకాంక్ష ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని దీనికి గాను చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు ఢిల్లీకి బయలుదేరి జంతర్ మంతర్ దగ్గర నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు రాందాస్ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జ్ నాగరాజు కురుమయ్య రాములు సంజీవ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు మంత్రివర్గంలో స్థానం సంపాదించుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను సిపిఎం రాష్ట్ర ఉమ్మడి జిల్లా నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జూపల్లి కృష్ణారావును కలిసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్ రాములు, వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్, నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి పర్వతాలు ఇతర నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు



సూచిక బోర్డులు కరువు

నవతెలంగాణ - వీపనగండ్ల.

మండల పరిధిలోని తూంకుంట నుండి వల్లభాపురం వరకు వల్లభాపురం నుంచి వీపనగండ్ల వరకు గ్రామాలలో మూలమలుపులు ప్రమాదాలకు నిలయమైనాయి. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్డు వేసినా మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం మరిచారు. రోడ్లన్నీ గుంతలు లేకుండా అద్దంలా ఉండడంతో వాహనాలు రయ్యిన దూసుకుపోతున్నాయి మూలమలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరికి వచ్చే వరకు కనిపించడం లేదు దీంతో వాహనదారులు తికమక పడుతున్నారు రాత్రి వేళలో మరి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది వానలో లైట్లకి ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి పలువురు తెలిపారు. నాగర్ల బండ తండా నుంచి తూముకుంట వరకు గ్రామాల సమీపంలో ప్రమాదంకరంగా మూలమలుపులు ఉన్నాయి జిల్లా అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుచున్నారు.

సూచిక బోర్డులు ఉండాలి :
ఆర్, గోవిందనాయక్ ఉప సర్పంచ్, నాగర్ల బండ తండా

పంచాయతీరాజ్ శాఖ అధికారులు మలుపుల విషయంలో త్వరగా స్పందించాలి. కొన్ని సంవత్సరాలుగా ఇలాగే మలుపులు ఉఉన్నా స్పందించడం లేదు మూలమలుపుల దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి రోడ్డుకి ఇరువైపులా ఉండే ముళ్ళ పొదలను తొలగించాలి.



స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలి : తులసీదాస్, నాగర్లబండ తండ

మూల మలుపుల దగ్గర అధికారులు ప్రమాదాలు జరగకుండా స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. వాహనాల స్పీడ్ తగ్గించే ఏర్పాటు చేయాలి.

రాత్రులలో ఇబ్బందిగా ఉంది : రామకష్ణ వల్లభాపురం గ్రామం

రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే ఎంతో ఇబ్బందిగా ఉంది. మూల మలుపుల వద్ద రోడ్డు కనిపించకపోవడంతో జారి పడిపోయే ఆస్కారం ఉంది. దీంతో గాయాలు అవుతున్నాయి.

దోలారోహనం లో పాల్గొన్న మాజీ మంత్రి



నవతెలంగాణ వనపర్తి

మాజీమంత్రి నిరంజన్ రెడ్డి సితార ఫంక్షన్ హాల్లో జరిగిన సురేష్ వనజల కుమారుణ్ణి డోలారోహణం కార్యక్రమములో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయానికి తరలివచ్చిన చిమనగుంటపల్లి, తదితర గ్రామ కార్యకర్తలకు పార్టీ బలోపేతం పై దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా పోరాడాలని పార్టీకి ద్రోహం చేసిన వారిని గుర్తించి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యకర్తల్ని కాపాడుకుంటానని, ధైర్యంగా వుండాలని, అండగా తాను ఉంటానని బరోసా ఇచ్చారు. ఆయన వెంట జెడ్పి చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీదర్, మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, కోళ్ల వెంకటేష్, జాత్రు, ఎస్.శ్యామ్, చీర్ల విష్ణు, పుట్టపాక మహేష్, చిట్యాల రాము, నిరంజన్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి మరింత ప్రజల మధ్యనే ఉండాలి

- నాతో ఉన్నవాళ్ల కోసం నేను ఎంతవరకైనా వెళతా..
- కౌన్సిలర్స్ అంతరంగిక సమావేశ ములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

ఇకనుంచి మరింత ప్రజల మధ్యనే ఉండాలని టిఆర్ఎస్ కౌన్సిలర్లు కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లతో గురువారం ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజులలో పాలకవర్గం తమకు ఉన్న అధికారాలు ఉపయోగించుకొని



ప్రజలకు మరిన్ని సేవలు అందించి వారి విశ్వాసం పొందాలని అన్నారు. స్థానిక సంస్థలలో పాలకులు సుప్రీం ఎవ్వరి ఒత్తిడులకు లొంగాల్సిన అవసరం లేదన్నారు. తన హయాములో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలూ ముమ్మరంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గట్టు యాదవ్,వాకిటి.శ్రీదర్, పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, సమద్, పి.మహేష్, జంపన్న, బాషా నాయక్, నాయకులు ఉంగలమ్ తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నందిమల్ల శ్యామ్, శరవంద, శేఖర్, రహీమ్, రమేష్ నాయక్, గోపాల్ యాదవ్, కృష్ణ, శ్రీను, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పంటల

మార్పిడిని ప్రోత్సహించాం

- జిల్లాలో 14 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు
-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

తెలంగాణలో పంటల మార్పిడిని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఏడాదిన్నర క్రితం వనపర్తి మండలం చిట్యాల సమీపంలో రైతు ముష్టి బాలీశ్వర్ తన పొలంలోని ఐదు ఎకరాలలో సాగుచేసిన ఆయిల్ ఫామ్ సాగు పంటను, ఏపుగా పెరిగిన మొక్కలు, అంతరపంటగా సాగుచేసిన వేరుశెనగ పంటలను జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి తో కలిసి నిరంజన్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు బాలేశ్వరును ఆయన అభినందించారు. అనంతరం మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అనేక లాభాలు ఉన్నాయన్నారు. అంతరపంటగా నాలుగేళ్ళ వరకు వివిధ పంటలు సాగుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వనపర్తి జిల్లాలో దాదాపు 14 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు. 2 లక్షల ఎకరాల్లో సాగుతో దేశంలోనే అగ్ర స్థానంలోకి తెలంగాణ ఆయిల్ పామ్ సాగు చేరిందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతోనే రైతాంగానికి గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు: ఏఎస్ఐ శ్రీదేవి



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ పాలిటెక్నిక్ అగ్రికల్చర్ కళాశాలలో షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్టు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎటువంటి విషయాలు ఉన్నా తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినులు సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృథా చేసుకుంటున్నారని, అలా గాకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదవాలని, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, లెక్చరర్స్, విద్యార్థులు, షి టీం పోలీసులు సమీన, లయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిని కాపాడిన యశోద ఆసుపత్రి వైద్య బృందం



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎం వై ఎస్ బంకేటాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మలక్పేట ఆసుపత్రి యాజమాన్యం వారు వనపర్తి జిల్లాలో శ్రీ సాయి హాస్పిటల్ డాక్టర్ పద్మలత భర్త యాదాచారి 61 సంవత్సరాలు గల వ్యక్తి కి యశోద యాజమాన్యం వారు డాక్టర్ శశికిరణ్ ఆధ్వర్యంలో సర్జరీ చికిత్స చేసి ప్రాణాలను కాపాడారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మ్యుకోర్మై కోసిస్ అనేది న్యూ కోరల్ శనికి చెందిన ఫంగస్ ఇన్ఫెక్షన్ వల్ల ఎదురయ్యే అరుదైన ఫంగల్ ఇన్ఫెక్షన్ అని దీనివల్ల ప్రాణాలు పోయే అవకాశం ఎక్కువగా ఉందని ఇది నియంత్రణ లేని చక్కెర వ్యాధి వలన వస్తుందని వనపర్తికి చెందిన ఈ యొక్క పేషెంట్ మా దగ్గరికి రావడం జరిగిందని కొంత కాలం పాటు డయాలసిస్ చేయడం జరిగిందని తర్వాత అవయవదాన్ ద్వారా కిడ్నీ కిడ్నీ మార్పిడి చేయడం జరిగింది అని ఆ తర్వాత ఇతనికి ఈ వ్యాధి రావడం వలన రెండు వారాలపాటు చికిత్స అందించి ఆయన ప్రాణాలను కాపాడడం జరిగిందని ఈ యొక్క ఇన్ఫెక్షన్ సోకిన వ్యక్తులు నూటికి 96 మంది చనిపోతారని ఇటువంటి కఠినమైనటువంటి చికిత్సను మేము సమర్థవంతంగా నిర్వహించి ప్రాణాలను కాపాడడం జరిగిందని వారు తెలిపారు అత్యంత క్లిష్టతరమైన జబ్బులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వైద్య సేవలు అందుబాటులో యశోద ఆసుపత్రిలో ఉన్నాయని మా ఆసుపత్రి సిబ్బంది చక్కటి చికిత్సను పరిష్కారాలను అందజేస్తుందని వారు తెలిపారు

స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను ఎన్నుకోవడంపై హర్షం

నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితుల వెంట ఉంటుందని, దళిత ఎమ్మెల్యేను మొదటిసారి స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎస్సీ నాయకులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిపిసిసి ప్రతినిధి శంకర్, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్ , మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, సీనియర్ నాయకులు మహమూద్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జామల్, జమ్మిచెడు ఆనంద్, కొత్త గణేష్, మాల శీను,తిరుమల,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, మోహన్, మాచర్ల లక్ష్మణ్, ప్రభాకర్, నవీన్,రఫీ,కిఫాయత్ మరియు నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు అడిగితే ఇవ్వొద్దు :కలెక్టర్ కోయా శ్రీ హర్ష

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

పని చేయడానికి పైసలు అడిగితే నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎవరైనా పనులు చేయడానికి డబ్బులు అడిగితే ఇవ్వరాదని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ప్రజలకు పని చేసేందుకే ప్రభుత్వ అధికారులు ఉన్నారని, కార్యాలయాల్లో ఎవరికి నయా పైసా కూడా ఇవ్వరాదని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. అవినీతికి తావు ఇవ్వొద్దని, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలు పారదర్శకమైన సేవలను పొందాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నారాయణపేటలోని మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్, రిజిస్ట్రార్ కార్యాలయాలలో పాటు లేఅవుట్ అప్రూవల్ కోసం వెళ్ళిన వారి నుంచి కొంతమంది డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ అన్నారు. ఒకవేళ ఆయా కార్యాలయాల్లో పనిచేసే వారు ప్రజల నుంచి డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులు, ఉద్యోగులతో తమ పనులు చేసుకోవాలన్నారు.

సాగునీటిని విడుదల చేయండి :ఎమ్మెల్యే

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

కోయిల్ సాగర్ ప్రాజెక్టు ద్వారా రబీ సీజన్‌లో నారాయణపేట నియోజకవర్గంలో రైతులకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి గురువారం రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఇంజనీర్ ఇన్‌చీఫ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేసుకుంటున్న రైతుల కష్టాలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను సమస్యలను అధికారులకు వివరించారు. అధికారులు స్పందించి ఎన్.సి (ఇంజనీరింగ్ ఇన్ చీఫ్)సానుకూలంగా స్పందించి రైతులకు సాగునీటిని విడుదలకు చర్యలు తీసుకుంటామని సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తే చర్యలు

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

లేఅవుట్ల అనుమతుల విషయంలో అధికారులు పారదర్శకంగా మంజూరు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ ఆదేశించారు. గురువారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని లేఔట్లను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ అనుమతి కొరకు దరఖాస్తు చేసుకునేవారు ఏ అధికారికి ఎలాంటి లంచం ఇవ్వకూడదన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి మంజూరు చేయాలన్నారు.

విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలి

నవతెలంగాణ -ఉండవల్లి.

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. గురువారం మానవపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు ఆయా సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతతో ఉంటూ పేద విద్యార్థులకు ఉన్నత స్థాయిలో విద్య అందే విధంగా చూడాలని కోరారు. రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వసతులు పరిశుభ్రత పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ. ఉపాధ్యాయులు సునీత రాధా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | డిసెంబర్ 15, 2023 | www.navatelangana.com

17న క్రాస్ కంట్రీ, సబ్ జూనియర్స్, డైరెక్ట్ నేషనల్స్ అథ్లెటిక్స్ సెలెక్షన్స్..

- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సోలపోగుల స్వాములు

నవ తెలంగాణ - కందనూలు

క్రాస్ కంట్రీ, సబ్ జూనియర్స్, డైరెక్ట్ నేషనల్స్ అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ఈ నెల 17న ఉంటాయనిజిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. ఈ నెల 23 న కామారెడ్డిలో జరగబోయే రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీల కొరకు, అలాగే వచ్చేనెల జనవరి మొదటి వారంలో ఖమ్మం జిల్లాలో జరగబోయే తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ కొరకు, గుజరాత్ లో జరగబోయే డైరెక్ట్ నేషనల్స్ అథ్లెటిక్స్ మీట్ పోటీలలో పాల్గొనేందుకు సెలెక్షన్ జరుగుతాయన్నారు. 17న (ఆదివారం)ఉదయం 9 గంటలకు కల్వకుర్తి సమీపాన గల సిబిఎం కళాశాల మైదానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ ఉంటాయని సోలపోగుల స్వాములు తెలిపారు

అట్టహాసంగా జోనల్ క్రీడలు ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత : లెక్టర్ ఉదయ్ కుమార్
- హాజరైన మున్సిపల్ చైర్మన్, పలు జిల్లాల అధికారులు



నవతెలంగాణ - అచ్చంపేట

ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థుల అండర్ – 14, అండర్ – 17 జోనల్ స్థాయి క్రీడా పోటీలు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడాప్రాంగణంలో గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. అంతకుముందు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల నుంచి వచ్చిన 1657 మంది క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. పోటీలు ప్రారంభానికి ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ముఖ్యమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని అన్నారు. అచ్చంపేట మూడోసారి జోనల్ క్రీడలకు ఆతిథ్యమిస్తుందని అందుకు కృషి చేసిన అధికారులకు ప్రజా ప్రతినిధులను ఆయన అభినందించారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఏడు జిల్లాల నుంచి వచ్చిన బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో ఆడి విజయం సాధించాలన్నారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, తను కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని క్రీడల ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసు అని చెప్పారు. గ్రామీణ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను బయటకు తీసేందుకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రింగ్‌బాల్, అథ్లెటిక్, ఇండోర్, బాస్కెట్‌బాల్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రతి విద్యార్థి జోనల్ రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. పోటీల్లో పాల్గొన్న టీంలు నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, మహబూబ్ నగర్, వాలీబాల్, బాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నీ కాయిట్, క్యారమ్స్, చెస్, లాంగ్‌జంప్, హైజంప్, హ్యాండ్‌బాల్‌తో పాటు అథ్లెటిక్ పోటీలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్టు నాగర్ కర్నూల్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు భద్రాచలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నట్టు ఆయన తెలిపారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, పలువురు అధికారులు విద్యార్థుల క్రీడా విశిష్టతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, నల్లగొండ డి టి డబ్ల్యు రాజ్ కుమార్, సూర్యాపేట డి టి డబ్ల్యు శంకర్ ఏ టి డబ్ల్యు లక్ష్మారెడ్డి, బాలకృష్ణ, అచ్చంపేట ఎంఈఓ రామారావు, అచ్చంపేట సీఐ అనుదీప్ ఆయా జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ టి డబ్ల్యులు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులు సర్పంచుల పనితీరు బాగుంది

- అప్పాజిపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎన్ ఐ ఆర్ డి బృందం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఆదర్శ గ్రామం అవార్డు దక్కించుకోవడంలో భాగస్వాములైన అధికారుల సర్పంచుల పనితీరు బాగుందని ఎన్ ఐ ఆర్ డి బృందం అన్నారు. మండలంలోని అప్పాజీపల్లి గ్రామాన్ని జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ బృందం గురువారం సందర్శించారు. ఐదు రాష్ట్రాలకు చెందిన సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు నాన్ గెజిటెడ్ అధికారులు గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ద్వారా జరిగిన అభివృద్ధి పనుల నిర్మాణాలు పరిశీలించారు. మరుగుదొడ్లు వెంకట గుంతల నిర్మాణాలు పారిశుధ్యం సామాజిక భద్రతఅంగన్వాడి కేంద్రాల నిర్వహణ వ్యవసాయ పంటలు నీటి లభ్యతవాటి వంటి విషయాలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఎస్సీ కాలనీలో తిరుగుతూ ప్రభుత్వ ఫలాలు ఏ మేరకు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు ఆదర్శ గ్రామం అవార్డు దక్కించుకోవడంలో భాగస్వాములైన అధికారుల సర్పంచుల పనితీరు బాగుందన్నారు. గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు తిమ్మాజిపేట నర్సరీ పల్లె పకృతి వనాన్ని ప్లాస్టిక్ కలెక్షన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ జల్లి తిరుపతమ్మడిఎల్పిఓ రామ్మోహన్ రావు డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్ ఎంపీటీవో కరుణశ్రీ ఎంపీవో బ్రహ్మచారి పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

30 పడకల ఆసుపత్రి సందర్శన

- త్వరలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం
- జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్ చంద్ర



నవ తెలంగాణ -ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని 30 పడకల ఆసుపత్రిని (సి హెచ్ సి)జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ రమేష్ చంద్ర గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి చికిత్స అందిస్తున్న తీరును తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభిస్తున్నట్లు అందుకు తగిన ఏర్పాట్లను చేసుకోవాలని సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ విధిగా యూనిఫామ్ ధరించాలని చెప్పారు. అదే విధంగా ఆసుపత్రిలోని పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బిక్కులాల్, డాక్టర్ శివలీల, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు , ఎల్ టి పురేందర్,స్టాఫ్ నర్స్ వెంకటమ్మ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ప్రజల వైపే ఉంటాం



నవతెలంగాణ- కొల్లాపూర్

ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ప్రజలవైపే ఉంటాం. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు .నాకు అండగా ఉండి నాకు మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు.నియోజకవర్గ ప్రజలకు ఏలాంటి కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చిన అండగా ఉన్నాను.కరోనా సమయంలో ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గ ప్రజల వెంటే ఉన్నాను.మీరు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటూ కొల్లాపూర్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు ఉంచాను. కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజల చిరకాల స్వప్నం సోమశిల సిద్దేశ్వర బ్రిడ్జి జాతీయ రహదారి , హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల , పాలిటెక్నిక్ కళాశాల, బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, కోడేరు , పాన్ గల్, వీపనగండ్ల మండల కేంద్రాలలో సిసి రోడ్లు నిర్మాణాలు పూర్తి చేసాము.నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ తన మన అని తేడా లేకుండా ఆరోగ్యం బాలేకుండా ఉన్న కుటుంబాలకు అండగా ఉంటూ దాదాపు 15 కోట్ల రూపాయలను సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి రూపం లో అండగా ఉన్నాను.రైతులకు సాగునీటి విషయంలో సింగోటం గోపాల్దిన్నె , బాచారం హై లెవెల్ కెనాల్ , రామన్న గట్టు , మల్లేశ్వరం లిఫ్ట్ , పసుపుల బ్రాంచ్ కెనాల్ వైండనింగ్ , జిల్దర్ తిప్ప , మంజూరు చేశామని ఇప్పుడున్న నాయకులు పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ గెలిచిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వరుస కథనాలకు స్పందన

- ఆశ్రమ, గురుకుల పాఠశాలల వసతుల లేమి పై మండల స్థాయి అధికారుల బృందం తనిఖీ
- డివిజనల్ పంచాయితీ అధికారి ఆధ్వర్యంలో గురుకులాలను తనిఖీ చేసిన మండల స్థాయి అధికారులు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నవతెలంగాణ దినపత్రికలో అచ్చంపేట మండల పరిధిలోనీ గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలో వసతుల లేమి పై విద్యార్థులు అవస్థలు పడుతున్న వరుస కథనాలకు అచ్చంపేట డి ఎల్ పి ఓ వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం నాడు మండల సాయి అధికారుల బృందంతో గురుకులాల, ఆశ్రమ పాఠశాలల సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటయ్య మాట్లాడుతూ అచ్చంపేట డివిజన్ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు గురుకుల విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాల వసతుల పై అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పరిశీలన చేయడం జరిగిందని అచ్చంపేట డివిజనల్ పంచాయతీ అధికారి కే. వెంకటయ్య గురువారం నాడు తెలిపారు. మండల స్థాయి అధికారుల బృందంతో ఆయా విద్యాలయాలలో మంచినీటి సరఫరా, వంట గదుల పరిశీలన, స్నానపు గదులు మరియు మరుగుదొడ్ల పనితీరు విధానాన్ని పరిశీలించి నివేదికను తయారు చేయడం జరిగిందని, ఇట్టి నివేదికను త్వరలోనే పూర్తిస్థాయి సమాచారంతో గౌరవ శాసనసభ్యులు గారికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి సందర్శనలో అమరాబాద్, పదరా, బల్మూర్, లింగాల, అచ్చంపేట, ఉప్పునుంతల మండలాల ఎంపీడీవోలు రామ్మోహన్, శంకర్, దేవన్న, గీతాంజలి, మధుసూదన్ గౌడ్, లక్ష్మణరావు ఎంపీ ఓలు వెంకటయ్య, వెంకటేష్, నారాయణ, చంద్రశేఖర్, నర్సింలు, కర్ణ, ఎంఈఓలు బాలకిషన్, రామారావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



కలెక్టర్ సాక్షిగా భార్య హోదాలో భర్త





నవతెలంగాణ - అచ్చంపేట

పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల జోనల్ స్థాయి క్రీడలను జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రెండవ వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల పాల్గొనాల్సి ఉంది. అయితే ఆమె హోదాలో భర్త సుంకరి బాలరాజు వేదికపై కూర్చున్నారు. జిల్లా కలెక్టర్ ఉన్న సమయంలోనే అధికారిక కార్యక్రమంలో భార్య హోదాలో భర్త పాల్గొనడం చర్చనీయాంశం అయింది. గతంలోనూ ఇదే రీతిన హాజరయ్యారని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి...

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్



నవ తెలంగాణ - కందనూలు

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని కోరారు, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆ వర్గానికి 10 శాతం రిజర్వేషన్లను కేంద్రం కల్పించిందన్నారు. దేశంలో 56శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లను పెట్టాలని 30 ఏండ్లుగా పోరాడుతున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు, బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా గొర్రెలు, బర్రెలు, పందులు, పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని శాశ్వత బిచ్చగాళ్ళుగా మారుస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ సామాజిక రంగంలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేదని వ్యాఖ్యానించారు, బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్‌ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు, వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములు రూపొందించాలని కోరారు.

ఈ కేవైసి కోసం ఎల్‌పిజి ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు.

నవ తెలంగాణ - కందనూలు

రాష్ట్ర ప్రభుత్వ పథకం సిలిండర్ కు 500 రూపాయల సబ్సిడీ స్కీం ను పొందేందుకు ఈ కేవైసి ని డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని పుకార్లు రావడంతో ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల వద్దకు భారీ సంఖ్యలో వినియోగదారులు వస్తున్నారని మరియు ఈ కేవైసి ని పూర్తి చేయడానికి గంటల తరబడి వేచి ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ పథకం సబ్సిడీ సిలిండర్ కొరకు విధి విధానాలు ఇంకా మాకు అందలేదని జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం చమురు మార్కెటింగ్ కంపెనీల ద్వారా వినియోగదారుల ఇంటి వద్దకే వెళ్లి ఈ కేవైసి ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మాకు ఆదేశించారని, అందువల్ల మేము మా వినియోగదారులను భయాందోళన చెందవద్దని అభ్యర్థిస్తున్నామని తెలిపారు.దయచేసి ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల వద్ద గుంపులు గుంపులుగా రావద్దని మరియు శాంతి భద్రతల పరిస్థితిని సృష్టించవద్దని అన్నారు.ఎల్ పి జి డెలివరీ బాయ్ సిలిండర్ డెలివరీ కోసం మీ ఇంటిని సందర్శించినప్పుడు మీ యొక్క ఈ కేవైసి పూర్తి చేయాలని కోరారు. ఏదైనా ఇబ్బంది లేదా సాంకేతిక సమస్య ఉంటే, అప్పుడు మీరు మీ సంబంధిత పంపిణీదారులను సందర్శించాలని ఆయన కోరారు.

ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ -కోడేరు

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోడేరు మండల తహసిల్దార్ జి. సైదులు తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల కు ముందు ఓటు హక్కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ రాని వాళ్ల కూడా ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే 21 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు డిక్లరేషన్ ఫామ్ లో వారికి ఎక్కడ కూడా ఓటు హక్కు లేనట్లుగా ధ్రువీకరించి ఇవ్వాలని ఆయన సూచించారు.

ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్‌టి లకు వేతనాలు ఇవ్వాలి

నవ తెలంగాణ- అచ్చంపేట

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు 8 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్ డిమాండ్ చేశారు. టిఎస్‌యుటిఎఫ్ పదర మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలకు (ఆశ్రమ స్కూల్ ఉడిమిళ్ళ ,ఎంపీయుపిఎస్ చిట్లంకుంట ,జడ్పీహెచ్ఎస్ వంకేశ్వరం ,జడ్పీహెచ్ఎస్ పదర,కేజీబీవీ రాయల గండి) సందర్శించి 40 సభ్యత్వాలను చేయించమని తెలిపారు .ఈ సందర్భంగా కొర్ర శంకర్ గ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను మేనిఫెస్టో చెప్పిన విధంగా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు, కేంద్ర ప్రభుత్వము సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్ రామ్చంద్రు , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. జవహర్లాల్ , బిక్కు రాథోడ్ ,మండల ఉపాధ్యక్షులు ఎం గోపి సింగ్, మండల గౌరవ అధ్యక్షులు పుల్లయ్య శివానంద చారి ,ఆంజనేయులు మరియు కే జవహర్లాల్, ఎన్ శ్రీను, కృష్ణవేణి ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పెండింగ్ పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ - వంగూరు



నాగర్ కర్నూల్ డి ఈ ఓ గోవిందరాజు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వారి స్వగ్రా మము వంగూరు మండలం కొండారెడ్డిపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను గురువారం సందర్శించారు. పాఠశాలలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనులను, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో కొరత ఉన్న ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలని ఉప సర్పంచ్ వేమరెడ్డి కోరారు. డీఈఓ వెంటనే స్పందించి పాఠశాలలలో జిహెచ్ఎం జూనియర్ అసిస్టెంట్,స్వీపర్, వాచ్ మెన్ ప్రాథమిక పాఠశాలకు ఒక టీచర్, స్వీపర్ పోస్ట్ లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డీఈవో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, సామరత్యాల పెంపుకు అందరు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శంకర్ నాయక్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మురళీధర్ రెడ్డి , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లింగమయ్య వార్డు నంబర్ వంశీ, రాఘవేందర్, కృష్ణయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.(1) కొండారెడ్డిపల్లి నీ సందర్శించిన డీఈవో గోవిందరాజ్

ఆటో కార్మికులకు ప్రత్యామ్యాయ మార్గాలు చూపాలి



నవతెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పేరుతో రవాన రంగ కార్మికులు రోడ్డున పడ్డారని వారికి ప్రత్యాయమా మార్గాలు చూపాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాలో జిల్లాలో ఉన్న రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి కార్యదర్శి పొదీల రామయ్య అన్నారు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ఆటో స్టాండు దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై 50 లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి యొక్క సంక్షేమాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితబస్సు ప్రయాణం పేరుతో మహాలక్ష్మి పథకం ప్రారంభించడం వల్ల రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన అన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామాయ మార్గాలు చూపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేల రూపాయలు ఫైనాన్స్ లు తీసుకొచ్చి వివిధ రకాల వాహనాలు తీసుకొచ్చిన కార్మికులు రోడ్డుపాలయ్యారని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12000 రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా కార్మికుల పొట్ట గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని సోమవారం జరిగే కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాకు రవాణా రంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు సందర్భంగా రాష్ట్ర . ఈ కార్యక్రమంలో ఆటో రంగాల యూనియన్ నాయకులు చింతకాయల శివ మల్లేష్ సైదులు మహేష్ శివ సుబ్బయ్య సిరాజ్ శ్రీను సుల్తాన్ ఖయ్యూం వేణుగోపాల్ కృష్ణ వేణుగోపాల్ రాఘవేంద్ర పరమేష్ వెంకటేష్ బాలస్వామి కృష్ణయ్య కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

17నుండి రామాలయంలో ప్రత్యేక పూజలు..

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ లో గలశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల17 నుండి జనవరి14వరకు ప్రత్యేకంగా ధనుర్మాస ప్రత్యేక పూజలు ప్రతిరోజు తెల్లవారుజామున నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.గోదాదేవిమాత కృపాకటాక్షాలు పొందుటకు ధనుర్మాస పూజలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈనెల17నుండి ఆదివారం రోజు తెల్లవారుజామున ధనుర్మాస పూజలు ప్రారంభమవుతాయని తెలిపారు. అష్టోత్తర నామావళితో పుష్పార్చన, అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం అందజేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.పూజలో పాల్గొనే భక్తులువివరాలకు పూజారిని సెల్ 9440981253 లో సంప్రదించాలన్నారు..

గ్రామపంచాయతీ కార్మికులు పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ సిబ్బంది పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అది వారికి జీవితంలో వారికి, వారి కుటుంబానికి ఎంతో ఉపయోగప డుతుందని పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి నాగ శేషుఅన్నారు. గురు వారం స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు లైన 22 మందికి 399 రూపాయలతో పోస్టర్ ఇన్సూరెన్స్ చేయించి 8778 రూపాయలను చెల్లించడం జరిగిందని వీరందరికీ పోస్టల్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులు కూడా పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని అందువల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాలకు, లేదా మరణించిన వారికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందని అందుకోసం ప్రతి ఒక్కరు పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆయన అన్ని గ్రామ పంచాయతీల సిబ్బందిని కోరారు.